
AP 4PG 23 05 2025 FRIDAY qxp_Layout 1 23-05-2025 05:44 AM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 23 మే 2025

# బాల్య వివాహాలు జరిగితే మీరే బాధ్యత వహించాలి

## జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో బాల్య వివాహాలపై కలెక్టర్ సమీక్ష

- కిశోరి వికాసంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- అనంతపురం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకాంక్ష

అనంతపురం, మే 22 (అనంత ప్రభ)
జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగడానికి వీల్లేదని, ఒకవేళ ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే అందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో బాల్య వివాహాలపై కలెక్టర్ సమీక్షించారు.

లి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. బాల్యవివాహాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ లో ఏప్రిల్ రెండో తేదీ నుండి జూన్ 10 వరకు జరిగ్ కార్యక్రమాలలో ఆర్థిక, పొదుపు అంశాలకు సంబంధించి డీ.ఆర్.డీ.ఏ పీడీ వెళ్లాలన్నారు. సైబర్ నేరాల గురించి దిశ డీఎస్పీ వెళ్లాలన్నారు. ఉన్నత విద్య గురించి డిస్టిక్ ఒకేషనల్ ఆఫీసర్ వెళ్ళాలని, బాలికల స్పోర్ట్స్ కు సంబంధించి డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెళ్ళాలన్నారు. కౌమార బాలికలకు సంబంధించిన విషయాలలో ఆర్డీటీ, ఎన్జీవోలు ఈ ప్రోగ్రామ్స్ ఇప్పటివరకు ఎప్పుడు వెళ్లని అంగన్వాడి సెంటర్ కు వెళ్లి ఆ కార్యక్రమాల ఫొటోలను, ప్రోగ్రాం ఫీడ్బ్యాక్ తనకు తెలపాలన్నారు. కిశోరి వికాసం కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి పాల్గొని జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

డిస్టిక్ లెవెల్ కోహఆర్డినేషన్ కమిటీ మీటింగ్ ప్రివెన్షన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ లో కూర్చున్న



ప్రతి ఒక్క కమిటీ మెంబర్ నుండి బాల్యవివాహాలు నిర్మూలించడానికి కాంట్రిబ్యూషన్ కావాలని, వాటిని మీటింగ్ టు మీటింగ్ కచ్చితంగా నివేదిక రూపంలో తీసుకువచ్చి తర్వాత జరిగే కమిటీ సమావేశంలో వివరించాలన్నారు. పోలీస్ వారికి కూడా బైండోవర్స్ ఎన్ని అయ్యాయో తెలపాలన్నారు. చైల్డ్ మ్యారేజెస్ కు సంబంధించి ఎఫ్ ఐ ఆర్ ఇన్ఫర్మేషన్, గత ఫిబ్రవరి నుంచి జరిగిన మ్యారేజెస్ లో బైండోవర్స్, ఎఫ్ఐఆర్ లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.

అనంతపురం జిల్లాలో 557 గ్రామ పంచాయతీలు ఉన్నాయని వాటికి సంబంధించి ప్రతి గ్రామపంచాయతీలో బాల్యవివాహాల గురించి వాల్ రైటింగ్స్ రాయించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యను ఆదేశించారు. మైనార్టీ వెల్ఫేర్, ఏసీ ఎండోమెంట్స్, డిస్టిక్ రిజిస్టర్లు కూడా మ్యారేజ్ కి సంబంధించిన వారి దగ్గర ఉన్న డాటాను మీటింగ్ టు మీటింగ్ తప్పనిసరిగా అందించాలన్నారు.

జిల్లాలో ముస్లిం కమ్యూనిటీలో గుత్తి గుంటకల్ లో ఎక్కువ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వాటి గురించి ఐఈసీ యాక్టివిటీస్ చేయాలని ఆదేశించారు. ఇందులో మత పెద్దల్ని కూడా భాగస్వామ్యం చేయవలసిందిగా సూచించారు. ఐసీడీఎస్ పరిధిలో ఉన్న 11 ప్రాజెక్టుల సీడీపీఓలు తమ పరిధి లోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీని, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ అందర్నీ కలిసి చైల్డ్ మ్యారేజ్ గురించి చర్చించి వారి ఐడియాస్ తీసుకుని ముందుకెళ్లాల్సిందిగా సూచించారు. తదుపరి సమావేశంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్లో చైల్డ్ మ్యారేజెస్ గురించి అమలు చేస్తున్న కేస్ స్టడీస్ తీసుకుని ప్రజెంట్ చేయవలసిందిగా ఆదేశించారు.

బాల్య వివాహాలు పర్యావసానాలు అంశంలో వ్యాసరచనలో గెలుపొందిన సలోమి, అనూష, వక్తృత్వపు పోటీలో అమ్రిన్ తైబా, సంధ్య, నస్రిన్ బేగం, పోస్టర్ల తయారీలో దివ్య, ప్రణవి, హర్ష గోవిందు, చిన్న వయసులో గర్భధారణ – పర్యావసనాలు అంశంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన ఎన్ సుదీప్తి, ఉషారాణి, కల్పన లకు, పోస్టర్ మేకింగ్ లో ఆర్ వెన్నెల,పి గౌస్ మొయిద్దీన్, ఎం .జైపాల్ ,వక్తృత్వపు పోటీలో గెలుపొందిన విభా కర్వ, శ్రీలత, సబ్స్టాన్స్ అబ్యూస్ అంశంలో వ్యాసరచనలో యామిని, పోస్టర్ మేకింగ్ లో మహిమా స్వరూప, ఎంపవరింగ్ ఇండియన్ యూత్, డ్రైవింగ్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫార్ వికసిత్ భారత్ అంశంలో వక్తృత్వపు పోటీలో జె.దేవి దీక్షిత వ్యాసరచనలో షేక్ కుదుసియా తెహసీన, పోస్టర్ మేకింగ్ లో ఏ.హెచ్ .సాయి శ్రీనివాస్, వి. గురు ప్రకాష్, ఎస్ సుధా మాధవికి కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లను అందించి అభినందించారు.

కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఏ పీడీ శైలజ, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, డేటాడబ్ల్యూఓ బోయ రామాంజనేయులు, డి.ఎస్.పి మహబూబ్ బాషా, ఐసీపీఎస్ డిస్ట్రిక్ట్ చైల్డ్ లైన్ ప్రొటెక్షన్ ఆఫీసర్(డీసీపీఓ) మంజునాథ్ పాల్గొన్నారు.

## దురాక్రమనకు గురైన బ్రాహ్మణపల్లి చెరువు కాపాడండి

- మండల వ్యాప్తంగా దురాక్రమనకు గురవుతున్న ప్రభుత్వ భూములు
- కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్న భూ కబ్జాదారులు
- ప్రభుత్వ భూములపై ఉన్నతాధికారుల చర్యలు ఉత్తుతవే

కూడేరు, మే 22 (అనంత ప్రభ)
కూడేరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ చెరువు భూమిని కొందరు రియల్ వ్యాపారులు,భూ కబ్జాదారుల చేతుల్లో చిక్కుకుంది ప్రభుత్వ చెరువు భూమిని దురాక్రమ నుండి కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అయితే చర్యలు నామాత్రంగా ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు నడుస్తోంది. అయితే రియల్ వ్యాపారాలు భూ కబ్జాదారులు రోజురోజుకు రెచ్చిపోతు ప్రభుత్వ చెరువు భూములు సైతం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దాంతో ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు అన్నారు.అదేవిధంగా మండలంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని పక్కా గృహాలు నిర్మించాలని

అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు గురువారం రోజున తాసిల్దార్ కు వినతిని అందించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ నాయకత్వంలో సోత్రియ భూముల పరిశీలన కమిటీ జిల్లా వ్యాప్తంగా పర్యటించి పరిశీలించిన తర్వాత అనంతపురం జిల్లాలో స్తోత్రం భూమి లక్ష ఎకరాల వరకు ఉన్నదని ఇందులో భాగంగానే కూడేరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో 2000 వేల ఎకరాల స్తోత్రం ఉన్నదని కోశాధికారి రాయడు అన్నారు. ఈ స్తోత్రం భూమి రాజుల కాలంలో బ్రాహ్మణులకు ఇవ్వడం జరిగిందని ఆ తర్వాత కొన్ని ఏళ్లకు బ్రాహ్మణపల్లి కి సంబంధించిన చిన్న రామప్ప అనే ఒక పెద్ద భూస్వామి ఈ భూమిని అంతా కూడా బ్రాహ్మణుల నుండి ఆక్రమించుకోవడం జరిగింది. 1948 సంవత్సరంలో వచ్చిన చట్టం ప్రకారం సోత్రం దారులు ఆ భూములకు పై హక్కులు కోల్పోవడం జరిగిందని అలా జరగడం వల్ల ఎవరి సొంత నిర్ణయాలు మేరకు వారు ఆ భూములన్నింటినీ లక్షల రూపాయలకు అక్రమంగా విక్రయించుకోవడం జరుగుతోందని ఇందులో భాగంగానే బ్రాహ్మణపల్లి చెరువు భూమి సర్వే నెంబర్ 93 లో 134 ఎకరాల 67 సెంట్లు భూమిని కూడా అక్రమంగా ఆక్రమించుకొని ఈ భూమిని రకరకాల పేర్లతో మార్పిడి చేసి విక్రయించుకోవడం



జరిగిందని ఇలాంటి సమస్యలు ఎన్నో మా అఖిల భారత రైతు కూలీ సంఘం దృష్టికి రావడం వలన 2022 వ సంవత్సరం నుంచి సంఘం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ధర్నాలు రాస్తారోకోల ను నిర్వహించామని మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాపై కూడేరు మండల తాసిల్దార్ కు ఆర్ డి ఓ మరియు జిల్లా కలెక్టర్ కు అనేక వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అందుకు స్పందించినట్లు అధికారుల హడావుడి చేస్తూ ఆ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుంటుంది అదేవిధంగా భూస్వాముల దగ్గర ఉన్న రికార్డులన్నీ స్వాధీనం చేసుకుంటాం , ఆ భూమిలో ఎవరికి సంబంధం లేనట్లుగా హెచ్చరిక బోర్డు కూడా నాటుతామని చెప్పి ఇప్పటివరకు స్వాధీనం చేసుకోకపోవడం వల్ల ఎటువంటి ఎంక్వయిరీలో చేయకపోవడం వల్ల ఈరోజు మే 22వ తారీఖున ఈ భూమి ఆక్రమణపై కరపత్రాలు వేయించి కూడేరు తాసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పటికైనా చెరువు భూమిని వెంటనే స్వాధీనం చేసుకోకపోతే భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని తాసిల్దార్ కు కరపత్రం ఇస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ సంజప్ప, అఖిల భారత రైతు కూలి సంఘం కూడేరు మండల అధ్యక్షులు కామ్రేడ్ కలగళ్ల శ్రీనివాసులు, అఖిల భారత రైతు కూలీ సంఘం కూడేరు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూడేరు మండల కార్యదర్శి వీరితో పాటు వివిధ గ్రామాల నుంచి వందమంది పాల్గొనడం జరిగింది

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

శింగనమల, మే 22 (అనంత ప్రభ)
శింగనమల మండలం మరవకొమ్మ క్రాసులో వెలసిన అతి పురాతనమైన శ్రీ మరవ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి మహోత్సవంను భక్తబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ఆంజనేయ స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించిడంతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజలలో సింగనమల.ఏంపీడీ భాస్కర్ ,సీహెచ్ సీ మెడికల్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



## బీసీ మహిళ జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మకు క్షమాపణ చెప్పాలి

అనంతపురం, మే 22 (అనంత ప్రభ)
నిన్నటి రోజున గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ గారి అనుమతి లేకుండా వారి ఛాంబర్ లోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన ముగ్గురు శాసనసభ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రచెర్ల హరి ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ వారి వైఖరిని వారి దౌర్జన్యాన్ని ఖండిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రవర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రథమ మహిళ క్యాబినెట్ హోదాలో ఉన్న ఒక మహిళా చైర్ పర్సన్ ని తన యొక్క అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి ప్రవేశించడమే కాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ ను మరియు సీఈఓ ను సభ్య సమాజం తలదించుకునేలా గట్టిగా అరుస్తూ,దూషిస్తూ, దౌర్జన్యం చేయడం ఏమిటని సమాజంలో మొదటి మహిళ జిల్లా పరిషత్ చైర్మన్ కి రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో దౌర్జన్యం చేసిన ఎమ్మెల్యేలు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేకపోతే మరెన్నో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో లేని కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని వాటిపై ప్రజా సమస్యలపై,ప్రజా బాగోగులపై,ప్రజల ఇబ్బందులపై, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి



సారించకుండా ఇలాంటి చిన్న చిన్న విషయాలపై రాద్ధాంతం చేయడం తగదని హితవు పలికారు. తక్షణమే బీసీ మహిళా జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మకు క్షమాపణ చెప్పి తీరాలని లేకపోతే బీసీ ఎస్సీ ఎస్టీలు ముఖ్యంగా వాల్మీకులు వ్యతిరేకతను కూటమి ఎమ్మెల్యేలు చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కుల్లాయప్ప,కనగానపల్లి మాజీ జెడ్పిటిసి అంకె లక్ష్మన్న,జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు,విద్యార్థి నాయకులు గంగవరం శశి,నసనకోట ముత్యాలు,మాదాపురం అనిల్,ఉపాధ్యక్షులు యోహాను ఏపీ కార్మిక సంఘం నాగేంద్ర, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నరేష్, రవికుమార్ నాయక్,జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు తాటికొండ నాగరాజు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షుడు సాకే వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ కేఎస్ జవహర్

అనంతపురం, మే 22 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన శ్రీ కేఎస్ జవహర్ ని అనంతపురం జిల్లాకు చెందిన నాయకులు తూ–ర్పు.గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ కులాల ఉద్యోగస్తుల సమస్యలపై చర్చించి మెమొరాండం సమర్పించడం జరిగింది .తర్వాత ఘనంగా సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామచంద్ర , అనంతపురం జిల్లా ఎస్సి ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరిమెట్ల



ఎల్లన్న , ఎస్సీ ఎస్టీ హెచ్ఎంస్ అండ్ ఎంఈఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ .గురు ప్రసాద్ మరియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ . ఓబుళపతి మరియు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నగేష్ పాల్గొన్నారు.

AP 4PG 23 05 2025 FRIDAY qxp_Layout 1 23-05-2025 05:44 AM Page 2



## యాడికి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



యాడికి, మే 22 (అనంత ప్రభ ) యాడికి మండలంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న ఆంజనే-య స్వామి ఆలయంలో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజామునే విశేష అభిషేక పూజలను నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు

## యాడికి మండలంలోని పలు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థుల విజయకేతనం



యాడికి, మే 22 (అనంత ప్రభ) యాడికి మండల కేంద్రములోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలియజేశా-రు. శ్రీ వివేకానంద హైస్కూల్ నందు ఐదవ తరగతి చదువుతున్న ధనుష్ కుమార్ రెడ్డి, పూజిత, మాదవి, అనన్య లు ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు

## కె మునిపిర కుమార్తె వివాహానికి హాజరైన కోటేగంటి నబి రసూల్



తాడిపత్రి , మే 22 (అనంత ప్రభ
బెంగళూరు సిటీ లో సీఎంఏ ఫంక్షన్ హాల్ నందు నీఖ వివాహం అపిజా రెహమాన్ నూతన వధూవరులను ఆశీర్వదించిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్ కుటుంబ సమేతంతో మరియు బంధుమిత్రులు కార్యక్రమం లో పాల్గొన్నారు

## భజన లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, మే 22 (అనంత ప్రభ
అనంతపురం జిల్లా తాడిపత్రి పటంలోని కడప రోడ్డు లో విష్ణు స్వామి పర్యవేక్షణలో వెలిచిన శ్రీ యోగి వేమన ఆశ్రమంలో హనుమజ్జయంతి పూజ, భజన మరియు సుందరకాండ ప్రవచనం హొమము కార్యక్రమాల ఆహ్వాన మేరకు హాజరైన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ముందుగా ఆయన హనుమజ్జయంతి పూజలో స్వామివారిని దర్శించుకుని విష్ణు స్వామి సహస్ర హస్త్రాలతో కంకణం కట్టించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగినది

## రేషన్ సక్రమంగా అందించాలి

అనంతపురం, మే 22 (అనంత ప్రభ)
కార్డుదారులకు డీలర్లు రేషన్ సక్రమంగా అందించేలా చూడాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గురువారం సాయినగర్ లోని పలు చౌక దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బియ్యం, తూకం తదితరాలను పరిశీలించారు. కార్డుదారుల ఇళ్లకు వెళ్లి సరుకులు పంపిణీ ఎలా చేస-్తున్నారు... తూకం సరిగా ఇస్తున్నారా.. అని ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీజీఎస్ ఫీడ్‌బ్యాక్‌లో అనంతపురం అర్బన్‌లో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం నాణ్యత బాగా లేదని చెప్పారన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడంతో పాటు లబ్ధిదారులతో మాట్లాడామన్నారు. అనంత పురం రూరల్, గుంతకల్లు మండలాల్లో బియ్యం తక్కువగా ఇస్తున్నారనే ఫిర్యాదులు అధికంగా వచ్చాయన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దారు హరికుమార్, సీఎస్‌డీటీ రామకృష్ణ, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర బీజేపీ నేతల నాయకత్వంలో విశేష ఉత్సాహం.



ధర్మవరం, మే 22 (అనంత ప్రభ
పవిత్ర హనుమాన్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కార్యాలయం వద్ద నుండి పేదింటి ఆంజనేయస్వామి ఆలయం దాకా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో ర్యాలీగా పాల్గొన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణ వ్యాప్తంగా ఆంజనేయుని జయజయకారాలతో మార్మోగింది. ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాలతో పాటు భగవద్ధ్వజాలు, సంగీత బృందాలు, ధ్వజపత్రాలతో శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణ కలిగించాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాట్లాడుతూ, హనుమంతుడు భక్తి, శక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక. అటువంటి ఆదర్శాలను పాటిస్తూ ధర్మవరం ప్రజల కోసం మనం పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం, అనుసరణతో ధర్మవరం పట్టణాన్ని సాంస్కృతికంగా, అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, పోలీసు శాఖకు, ప్రజలకు బీజేపీ కృతజ్ఞతలు తెలుపుతుంది. శోభాయాత్రలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, గిరిరాజ్ నగేష్, జింక రామాంజనేయులు, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, యువమోర్చా సభ్యులు, మహిళా మోర్చా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ మరవ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి



శింగనమల, మే 22 (అనంత ప్రభ)
హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం శింగనమల మండలం మరవకొమ్మ క్రాసులో వెలసిన అతి పురాతనమైన శ్రీ మరవ ఆంజనేయస్వామి దేవ-స్థానంలో హనుమాన్ జయంతి మహోత్సవంను భక్తబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ఆంజనేయ స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించిడంతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజలలో సింగనమల.ఏంపీడీ భాస్కర్ ,సీహెచ్ సీ మెడికల్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## ధర్మవరం లో హాకీ టర్ఫ్ ఏర్పాటు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధికి మరో మెట్టు



ధర్మవరం, మే 22 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారంతో ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి గారి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ మరియు ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ఇది కేవలం ఒక క్రీడా మైదానం మాత్రమే కాదు. ఇది ధర్మవరం యువతకు అవకాశాల తలుపులు త్రాసే అరుదైన అవకాశంగా నిలవనుంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దూరదృష్టితో మరియు క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన మరియు ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ధర్మవరం యువతకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునే సదవకాశం లభించనుంది. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈ ప్రక్రియ దానికి మరో సాక్ష్యంగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, సర్వేర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, అరవింద్ గౌడ్, బి. గౌరీ ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండియు ఆపరేటర్లను కొనసాగించాలి జ



హిందూపురం, మే 22 (అనంత ప్రభ)
హిందూపురం తాసిల్దార్ కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారిని ఎండియు ఆపరేటర్లు కలిసి తమను కొనసాగించాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది
ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మరియు ఎండియు ఆపరేటర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హఠాత్తుగా నిర్ణయం తీసుకొని ఎండియు ఆపరేటర్లను షాక్కు గురి చేసిందని ఈవిషయంలో ప్రభుత్వం పునరాలోచించి వారి పట్ల సానుకూలత వ్యక్తం చేయాలని తెలిపారు. ఎండియు ఆపరేటర్లును రోడ్డు పాలు కాకుండా వారిక అలాగే ఫైనాన్స్లో వాహనాలు తీసుకొని నడుపుతున్నారని ఏదైతే అగ్రిమెంట్ 2027 సంవత్సరం వరకు ప్రభుత్వం చేసుకున్నటువంటి అగ్రిమెంట్ ప్రకారం ఎండియు ఆపరేటర్లను కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారికి వినతి పత్రం ద్వారా తెలిపారు
ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎండియు ఆపరేటర్లకు ఉపాధి కల్పించి న్యాయం చేయాలని కోరారు
ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మా-రుతి రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాలప్ప, సహాయ కార్యదర్శి సిద్దగిరి సురేష్, ఎండియు ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు జిల్లా జోబాబు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, దాదు, వేణు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారులి

## ధర్మవరం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్ల నిధుల మంజూరు





ధర్మవరం, మే 22 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. 15వ ఆర్థిక సంఘం మార్గంలో రూ. 4.30 కోట్ల నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధుల రూ. 1.29 కోట్లు %-% ఘన వ్యర్థాల నిర్వహణకు,రూ. 1.29 కోట్లు %-% తాగునీటి సరఫరా మెరుగుదలకు, రూ. 1.72 కోట్లు %-% మునిసిపాలిటీ సాధారణ అభివృద్ధి పనులకు కేటాయించబడ్డాయి. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, ఆరోగ్య భద్రత పరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మంత్రివర్యులు శ్రద్ధ వహిస్తున్న విషయం ప్రత్యేకంగా పేర్కొనదగ్గది. ఈ నిధుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంలో ధర్మవరం ప్రజలు రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతున్నారు

## పెళ్లి వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన అనంత రూరల్ ఎంపీపీ వరలక్ష్మి




కూడేరు, మే 22 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో సాకే వెంకటరమణ కుమారుడు సాకే శివ పెళ్లి వేడుక కరుట్లపల్లి శ్రీరామాలయం నందు గురువారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పెళ్లి వేడుకలు అనంత రూరల్ ఎంపీపీ వరలక్ష్మి ,ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కొర్రకోడు లో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి



కూడేరు, మే 22 (అనంత ప్రభ)
కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో గురువారం రోజున శ్రీ ఆంజనేయ స్వామి మూలాధారులు, సేవకులు గ్రామ పెద్దలు మరియు శ్రీ గుండునాగప్ప స్వామి భక్త బృందం శ్రీ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ హనుమాన్ జయంతి కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆకు పూజ, అర్చన, సింధూర కుంకుమార్చన, మహా మంగళ హారతి, శ్రీరామ నామ జపం, హనుమాన్ చాలీస్ , సామూహిక భగవద్గీత పారాయణం, గ్రామోత్సవం,తదితర పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత-్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమానికి కూడా నిర్వహించారు.

## తోపుదుర్తి మోక్షిత విష్ణుప్రియ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమం



ఆత్మకూరు, మే 22 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె తోపుదుర్తి మోక్షిత విష్ణుప్రియ రెడ్డి నిశ్చితార్థ శుభ కార్యక్రమం హైదరాబాద్ లోని "ది సెలెబ్టీ కన్వెన్షన్" సెంటర్లో ఘనంగా జరిగింది.
ఈ నిశ్చితార్థ వేడుకకు కుటుంబ సభ్యులు మరియు రాప్తాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరయ్యారు.

## జిల్లా పరిషత్ ఛాంబర్ పైన దౌర్జన్యంగా మాట్లాడిన వారి పైన యఫ్.ఐ.ఆర్.బుక్ చేయాలి




అనంతపురం, మే 22 (అనంత ప్రభ)
అనంతపురం రెండవ పోలీస్ స్టేషన్ నందు మాజీ వై.ఎస్.ఆర్.పార్టీ చెందిన యమ్.పి.గోరంట్ల మాధవ్ మరియు విద్యార్థి విభాగం అధ్యక్షులు చంద్ర కలసి కూటమి యమ్.యల్.ఏ.లపైన రెండవ పోలీస్ స్టేషన్ నందు నిన్నటి రోజు జిల్లా పరిషత్ ఛాంబర్ పైన దౌర్జన్యంగా మాట్లాడం జరిగింది.వీరి పైన యఫ్.ఐ.ఆర్.బుక్ చేయాలనీ మీడియా కు తెలిపారు.

## అభివృద్ధి పథంలో కదిరి మున్సిపాలిటీ

కదిరి, మే 22 (అనంత ప్రభ)
కదిరి మున్సిపాలిటీలో పారిశుభ్రత కార్యక్రమ భాగంలో కొత్తగా 2 ట్రాక్టర్లను, 50 పుష్కట్ బండ్లను, గౌరవ కదిరి శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారి ఆదేశానుసారం కదిరి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కె ఎస్. దిల్షాదున్నిసా బహవుద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు సుధారాణి బాబయ్య, రాజశేఖరాచారి లు ప్రారంభించడం జరిగింది. 50 పుష్కార్ట్ లకు గాను రూ. 14.5 లక్షలు, అదే విధంగా రెండు ట్రాక్టర్లకు రూ. 15.23 లక్షలు, మొత్తం రూ. 29.73 లక్షల వ్యయంతో కదిరి మున్సిపాలిటీలో పారిశుభ్రత కోసం , పట్టణ సుందరికారణ ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించుటకు గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ గారి సహకారంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు తెలియజేశా-రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పారిశుధ్య కార్మికులు, ఇతర మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

AP 4PG 23 05 2025 FRIDAY qxp_Layout 1 23-05-2025 05:44 AM Page 3









## నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%అఘ్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే దయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..

ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగాంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



## కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కర్పూరం..

కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..

కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..

చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్టు దూరం..

కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..



కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమ-య్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..

మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

## ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.

ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %జు%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.

నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉ పయోగిస్తారు.

కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.

పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూ-రమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.

%జూశ్రీంశీ =ఘుం% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..

అల్సర్స్..

అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల దయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.

యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.

లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.

ఎలా వాడాలి..

ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

AP 4PG 23 05 2025 FRIDAY qxp_Layout 1 23-05-2025 05:44 AM Page 4



# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?

9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని బిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయిన్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి



రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సంసన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్దా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయత్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్థవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్దాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్దా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్దాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్దా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..
లు అనుకోదు.







PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com